క్లుప్తంగా

రైతులకు ఇబ్బందులు రావొద్దు

తహసీల్దార్ మధుసూదన్


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

మద్దూరు(హుస్నాబాద్): కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని ధూళిమిట్ట తహసీల్దార్ మధుసూదన్ సూచించారు. మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని తరలించడానికి లారీల కొరత ఏర్పడడంతో ఆదివారం ఆయన మూడు లారీలను ఏర్పాటు చేయించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డీటీ సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య పరీక్షలు


పేర్లు నమోదు చేస్తున్న సిబ్బంది

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 165 మందికి పరీక్షలు నిర్వహించారు. 65 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. వారందరికీ ఉచితంగా చికిత్స అందజేసి, రవాణా, భోజనం, మందులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులకే వర్తింపజేయండి


మాట్లాడుతున్న చంద్రయ్య

హుస్నాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులైన వారికే వర్తింపజేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం కోసం వేలాది మంది నిరుద్యోగులు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. పార్టీకి చెందిన కార్యకర్తలకు కాకుండా నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. బ్యాంక్‌లతో సంబంధం లేకుండా ఉపాధి మార్గాన్ని చూపించాలని సూచించారు. సమావేశంలో నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, పరశురాములు, వికాస్‌యాదవ్ ఉన్నారు.

చదువుల్లో రాణిస్తేనే గుర్తింపు


విద్యార్థినులను సన్మానిస్తున్న వెంకట్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): ఆడపిల్లలు చదువుల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ సర్పంచ్ పన్యాల వెంకట్ రెడ్డి అన్నారు. ఇటీవల ఏపీ ఈసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లికి చెందిన విద్యార్థినులు రేవతి, నవ్యను ఆదివారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిద్దరు రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండో ర్యాంకులు సాధించడం గ్రామానికే గర్వకారణమన్నారు. పేద విద్యార్థినుల ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు భూపాల్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ గారూ.. పట్టించుకోరూ!

చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలు
- నిలిచిన మురుగునీరు.. భరించలేని దుర్వాసన
- కొరవడిన పారిశుద్ధ్య నిర్వహణ
- ఇబ్బందుల్లో స్థానికులు

దుబ్బాక: మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో గడ్డి, చెత్తతో నిండిపోయాయి. ప్రధాన డ్రైనేజీలు సైతం మురుగుకూపంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల విజృంభించి నరకయాతన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

రోడ్లుకూడా అంతే..

డ్రైనేజీలే కాదు రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగానే ఉంది. వార్డులోని మినీట్యాంకుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


డ్రైనేజీలో చెత్తాచెదారం


గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిన డ్రైనేజీని చూపిస్తున్న మహిళలు


అపరిశుభ్రంగా మినీ ట్యాంకు పరిసరాలు

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకుంటలేరు



మా వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. డ్రైనేజీల్లో గడ్డి, పిచ్చిమొక్కలు మొలిచి మురుగునీరు నిలచిపోయింది. దీంతో భరించలేని దుర్వాసన, దోమలతో ఇళ్లో ఉండలేని పరిస్థితి దాపురించింది. కమిషనర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– రాకేశ్, 13వ వార్డు

ఆ బాధ్యత మనందరిది


విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

గజ్వేల్‌రూరల్: సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని వ్యాపారి మీల చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం హరిణ, సభ్యులు నరేశ్‌బాబు, పద్మజ్యోతి, సాయినాథ్‌రెడ్డి, శ్రీధర్, శివకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తే వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానం

సిద్దిపేటజోన్: నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరగనున్న ఉత్సవాల్లో పాల్గొనాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పత్రికలను అందించారు. చిన్నకోడూర్ మండలం విఠలపూర్‌లో ఈనెల 22 నుంచి జరిగే పెద్దమ్మ ఉత్సవాలు, పొన్నాల గ్రామంలో 21 నుంచి, అదేవిధంగా ఇర్కోడ్ గ్రామంలో జూన్ 2 నుంచి జరగనున్న మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు, దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.


హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

ఘనంగా వైనతేయ హోమం

కొనసాగుతున్న స్వర్ణోత్సవాలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ స్వర్ణోత్సవాల్లో భాగంగా వేద పండితులు వైనతేయ హోమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని త్రిదండి దేవనాథ్ చినజీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించారు. భక్తులకు ధర్మ సందేశాన్ని ప్రబోధించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమేశ్, విష్ణు, కార్యనిర్వహణాధికారి విశ్వనాథశర్మ, డైరెక్టర్లు శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

నోరు తెరుచుకున్న ప్రమాదం


పీర్లపల్లిలో తెరిచిఉన్న మ్యాన్‌హోల్

మండల పరిధిలోని పీర్లపల్లిలో సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. నిత్యం ఆ రోడ్డు గుండా వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌ను మూయించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

– జగదేవ్‌పూర్(గజ్వేల్)

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ పాతబస్టాండ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేశ్‌నగర్, ముస్తాబాద్ చౌరస్తా, ముర్షద్‌గడ్డ, మోహినిపుర ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసుల దాడి అమానుషం

హుస్నాబాద్: కాయకష్టం చేసుకునే ఒక దళిత యువకుడిపై పోలీసులు దాడిచేయడం అమానుషమని దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ అన్నారు. ఆదివారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. సైదాపూర్‌లో శీతలపానీయాల వ్యాపారం చేసుకునే దళిత యువకుడు బత్తుల మహేందర్‌పై ట్రైనీ ఎస్‌ఐ భార్గవ్ అకారణంగా దాడిచేసి కులం పేరుతో దూషించాడని, ట్రైనింగ్ పీరియడ్‌లోనే ఆయన చట్టాన్ని దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆ ఎస్‌ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని మహారాజ్‌తండాలో రూ.5 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి అన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు పితృ వియోగం


నర్సయ్య (ఫైల్)

చేర్యాల(సిద్దిపేట): పీఏసీఎస్ చైర్మన్ మేర్గు కృష్ణాగౌడ్ తండ్రి నర్సయ్య(75) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం ఆయన భార్యతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లి శనివారం రాత్రి తిరిగి వచ్చారు. తీర్థయాత్రలో వడదెబ్బకు గురైన ఆయన ఆదివారం తెల్లవారు జామున అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కొమురవెల్లి మండలం అయినాపూర్‌కు వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మృతుడికి నలుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారిలో మూడో కుమారుడు శ్రీనివాస్‌గౌడ్ ప్రస్తుతం డీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు.

శిఖరాగ్రానికి వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలు

- నేడు దివ్యవిమాన రథోత్సవం
- పురవీథులలో ఊరేగనున్న స్వామివారు

వర్గల్(గజ్వేల్): వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శిఖరాగ్రానికి చేరాయి. ఉత్సవాల్లో భాగంగా అర్చకులు ఆదివారం స్వామివారికి సుదర్శన హోమం, అర్చనలు నిర్వహించారు. సోమవారం కీలకమైన విమాన రథోత్సవం ఆవిష్కృతం కానున్నది. అందుకోసం తెల్లవారుజామున 4.30ని.లకు ఆలయ మండపం వద్ద విమానరథ ప్రతిష్ఠ చేస్తారు. అర్చకస్వాములు బలిహరణాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేలాది భక్తులు రథం లాగుతూ ముందుకు తీసుకువెళ్లే విమాన రథోత్సవ ఊరేగింపు ఉదయం 7 గంటలకు ప్రారంభంకానుంది. అంగరంగ వైభవంగా కొనసాగే ఈ రథోత్సవ వైభవం ప్రత్యక్షంగా తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తనున్నారు. అందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.


దివ్వెల వెలుగుల్లో వేణుగోపాలుని కోవెల

భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

ఎస్‌ఐ షేక్ మహబూబ్

మద్దూరు(హుస్నాబాద్): మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ షేక్ మహబూబ్ సూచించారు. మండల పరిధిలోని మర్మాముల గ్రామంలో ఆదివారం కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరన్నా మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. మూఢనమ్మకాల పేరుతో దాడులు చేసు కోవడం సరికాదని, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–03లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ స్నేహితులు 22 యేళ్ల తర్వాత కలుసుకుని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. అనంతరం గురువులను సన్మానించారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్, అంబన్‌నాయక్, శ్రీరాంతండా గ్రామాల్లో ఆదివారం హనుమాన్ మాలధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కీర్తలు ఆలపిస్తూ ఆంజనేయుని విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు కొలుగూరి మధకర్‌రెడ్డి, సాగర్, భానోతు లింగమూర్తి, గుగులోతు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్దిపేట నుంచి కొండగట్టుకు..

సిద్దిపేటజోన్: హనుమాన్ దీక్ష చేపట్టిన వంద మంది స్వాములు ఆదివారం సాయంత్రం సిద్దిపేట నుంచి కొండగట్టుకు పాదయాత్ర ప్రారంభించారు. గురుస్వామిగూడెం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాముల కోటిలింగేశ్వర ఆలయం నుంచి బయలుదేరారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బుధవారం కొండగట్టుకు చేరుకోనున్న స్వాములు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేయనున్నారు.


హతీరాంనాయక్‌తండాలో శోభాయాత్ర

హనుమాన్ నామస్మరణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట నుంచి సుమారు 100 మంది హనుమాన్ మాలధారణ స్వాములు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఉమాపార్థీవ కోటిలింగాల ఆలయం నుంచి యాత్ర ప్రారంభించారు. మహిళలు వారికి మంగళహారతులతో స్వాగతం పలికారు.

అలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యువతి వివాహం


నూతన వధూవరులతో అలయన్స్ క్లబ్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నిరుపేద యువతి వివాహం జరిపించారు. ఉమాపార్థీవకోటిలింగాల ఆలయంలో ఆ క్లబ్ సభ్యులు వర్ష(సంధ్య), వినయ్‌కుమార్ వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాములు, అంజయ్య, బాలచంద్రం, వైకుంఠం, అంతయ్య పాల్గొన్నారు.

హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ


ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్‌రెడ్డి తదితరులు

హుస్నాబాద్: హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో ఆదివారం ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుమల, శ్రీనివాస్, అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, స్వరూప, సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

కోహెడ(హుస్నాబాద్): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 22న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో జరుగనున్న హిందు ఏక్తా యాత్రకు తరలిరావాలి మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, వెంకటేశం, నర్సయ్య, బాపురెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీశ్, రాజనీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్

సంక్షిప్త వార్తలు

◆ 'సంస్కార భారతి' నూతన కార్యవర్గం




ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సంస్కార భారతి సిద్దిపేట జిల్లా సమితి పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా లక్కిరెడ్డి విజయ, ప్రధాన కార్యదర్శిగా మద్దుల నవీన్, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మాతృశక్తి జిల్లా కమిటీ, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

◆ పంచముఖ హనుమాన్‌కు హోమం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిల్లాపూర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్షదారులు ఆదివారం హోమం నిర్వహించారు. చందన, పంచామృతాభిషేకాలు చేశారు. నవగ్రహ పూజ నిర్వహించారు. కార్యక్రంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

◆ నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

మద్దూరు(హుస్నాబాద్): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకరాయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మర్కూక్(గజ్వేల్): నిరుపేదల జీవితాల్లో సీఎం సహాయనిధి వెలుగులు నింపుతుందని మాజీ ఎంపీపీ పాండుగౌడ్ తెలిపారు. మండలంలోని పాములపర్తికి చెందిన బైండ్ల మహేశ్‌కు మంజూరైన రూ.32,500 చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ రూప్లా తండాలో జ్వరాలపై అప్రమత్తం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): జ్వరం, చికున్‌గున్యా లక్షణాలు ఉంటే అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశించారు. ఆదివారం సిర్గాపూర్ మండలం వంగ్దల్ రూప్లా తండాను ఆయన సందర్శించారు. తండాలో వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. శిబిరంలో చికిత్స పొందుతున్న బాధితుల వివరాలు, మందులను పరిశీలించారు. చికున్‌గున్యా లక్షణాలతో బాధపడుతున్నారని తెలిసిన వెంటనే డీఎంహెచ్‌ఓ గాయత్రీదేవితో మాట్లాడి తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు శిబిరం కొనసాగిస్తామన్నారు. తండాలో ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు.

క్లుప్తంగా

రైతులకు ఇబ్బందులు రావొద్దు

తహసీల్దార్ మధుసూదన్


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

మద్దూరు(హుస్నాబాద్): కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని ధూళ్మిట్ట తహసీల్దార్ మధుసూదన్ సూచించారు. మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని తరలించడానికి లారీల కొరత ఏర్పడడంతో ఆదివారం ఆయన మూడు లారీలను ఏర్పాటు చేయించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డీటీ సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య పరీక్షలు


పేర్లు నమోదు చేస్తున్న సిబ్బంది

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 165 మందికి పరీక్షలు నిర్వహించారు. 65 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. వారందరికీ ఉచితంగా చికిత్స అందజేసి, రవాణా , భోజనం, మందులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులకే వర్తింపజేయండి


మాట్లాడుతున్న చంద్రయ్య

హుస్నాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులైన వారికే వర్తింపజేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం కోసం వేలాది మంది నిరుద్యోగులు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. పార్టీకి చెందిన కార్యకర్తలకు కాకుండా నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. బ్యాంక్‌లతో సంబంధం లేకుండా ఉపాధి మార్గాన్ని చూపించాలని సూచించారు. సమావేశంలో నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, పరశురాములు, వికాస్‌యాదవ్ ఉన్నారు.

చదువుల్లో రాణిస్తేనే గుర్తింపు


విద్యార్థినులను సన్మానిస్తున్న వెంకట్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): ఆడపిల్లలు చదువుల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ సర్పంచ్ పన్యాల వెంకట్ రెడ్డి అన్నారు. ఇటీవల ఏపీ ఈసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లికి చెందిన విద్యార్థినులు రేవతి, నవ్యను ఆదివారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిద్దరు రాష్ట్రస్థాయిలో మొదటి, రెండో ర్యాంకులు సాధించడం గ్రామానికే గర్వకారణమన్నారు. పేద విద్యార్థినుల ఉన్నత చదువుల కోసం తనవంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు భూపాల్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ గారూ.. పట్టించుకోరూ!

చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలు
- నిలిచిన మురుగునీరు.. భరించలేని దుర్వాసన
- కొరవడిన పారిశుద్ధ్య నిర్వహణ
- ఇబ్బందుల్లో స్థానికులు


డ్రైనేజీలో చెత్తాచెదారం


గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిన డ్రైనేజీని చూపిస్తున్న మహిళలు


అపరిశుభ్రంగా మినీ ట్యాంకు పరిసరాలు

దుబ్బాక: మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో గడ్డి, చెత్తతో నిండిపోయాయి. ప్రధాన డ్రైనేజీలు సైతం మురుగుకూపంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల విజృంభించి నరకయాతన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

రోడ్లుకూడా అంతే..

డ్రైనేజీలే కాదు రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగానే ఉంది. వార్డులోని మినీట్యాంకుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకుంటలేరు



మా వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. డ్రైనేజీల్లో గడ్డి, పిచ్చిమొక్కలు మొలిచి మురుగునీరు నిలిచిపోయింది. దీంతో భరించలేని దుర్వాసన, దోమలతో ఇళ్లో ఉండలేని పరిస్థితి దాపురించింది. కమిషనర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– రాకేశ్, 13వ వార్డు

ఆ బాధ్యత మనందరిది


విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

గజ్వేల్‌రూరల్: సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని వ్యాపారి మీల చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముంగిపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం హరిణ, సభ్యులు నరేశ్‌బాబు, పద్మజ్యోతి, సాయినాథ్‌రెడ్డి, శ్రీధర్, శివకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తే వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానం


హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

సిద్దిపేటజోన్: నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరగనున్న ఉత్సవాల్లో పాల్గొనాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పత్రికలను అందించారు. చిన్నకోడూర్ మండలం విఠలపూర్‌లో ఈనెల 22 నుంచి జరిగే పెద్దమ్మ ఉత్సవాలు, పొన్నాల గ్రామంలో 21 నుంచి, అదేవిధంగా ఇర్కోడ్ గ్రామంలో జూన్ 2 నుంచి జరగనున్న మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు, దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైనతేయ హోమం

కొనసాగుతున్న స్వర్ణోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ స్వర్ణోత్సవాల్లో భాగంగా వేద పండితులు వైనతేయ హోమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని త్రిదండి దేవనాథ్ చినజీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించారు. భక్తులకు ధర్మ సందేశాన్ని ప్రబోధించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమేశ్, విష్ణు, కార్యనిర్వహణాధికారి విశ్వనాథశర్మ, డైరెక్టర్లు శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నోరు తెరుచుకున్న ప్రమాదం


పీర్లపల్లిలో తెరిచిఉన్న మ్యాన్‌హోల్

మండల పరిధిలోని పీర్లపల్లిలో సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. నిత్యం ఆ రోడ్డు గుండా వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌ను మూయించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

– జగదేవ్‌పూర్(గజ్వేల్)

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ పాతబస్టాండ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేశ్‌నగర్, ముస్తాబాద్ చౌరస్తా, ముర్షద్‌గడ్డ, మోహినిపుర ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసుల దాడి అమానుషం

హుస్నాబాద్: కాయకష్టం చేసుకునే ఒక దళిత యువకుడిపై పోలీసులు దాడిచేయడం అమానుషమని దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ అన్నారు. ఆదివారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. సైదాపూర్‌లో శీతలపానీయాల వ్యాపారం చేసుకునే దళిత యువకుడు బత్తుల మహేందర్‌పై ట్రైనీ ఎస్ఐ భార్గవ్ అకారణంగా దాడిచేసి కులం పేరుతో దూషించాడని, ట్రైనింగ్ పీరియడ్‌లోనే ఆయన చట్టాన్ని దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆ ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని మహారాజ్‌తండాలో రూ.5 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి అన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు పితృ వియోగం


నర్సయ్య (ఫైల్)

చేర్యాల(సిద్దిపేట): పీఏసీఎస్ చైర్మన్ మేర్గు కృష్ణాగౌడ్ తండ్రి నర్సయ్య(75) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం ఆయన భార్యతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లి శనివారం రాత్రి తిరిగి వచ్చారు. తీర్థయాత్రలో వడదెబ్బకు గురైన ఆయన ఆదివారం తెల్లవారు జామున అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కొమురవెల్లి మండలం అయినాపూర్‌కు వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మృతుడికి నలుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారిలో మూడో కుమారుడు శ్రీనివాస్‌గౌడ్ ప్రస్తుతం డీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు.

శిఖరాగ్రానికి వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలు

- నేడు దివ్యవిమాన రథోత్సవం
- పురవీధులలో ఊరేగనున్న స్వామివారు


దివ్వెల వెలుగుల్లో వేణుగోపాలుని కోవెల

వర్గల్(గజ్వేల్): వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శిఖరాగ్రానికి చేరాయి. ఉత్సవాల్లో భాగంగా అర్చకులు ఆదివారం స్వామివారికి సుదర్శన హోమం, అర్చనలు నిర్వహించారు. సోమవారం కీలకమైన విమాన రథోత్సవం ఆవిష్కృతం కానున్నది. అందుకోసం తెల్లవారుజామున 4.30ని.లకు ఆలయ మండపం వద్ద విమానరథ ప్రతిష్ఠ చేస్తారు. అర్చకస్వాములు బలిహరణాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేలాది భక్తులు రథం లాగుతూ ముందుకు తీసుకువెళ్లే విమాన రథోత్సవ ఊరేగింపు ఉదయం 7 గంటలకు ప్రారంభంకానుంది. అంగరంగ వైభవంగా కొనసాగే ఈ రథోత్సవ వైభవం ప్రత్యక్షంగా తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తనున్నారు. అందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

ఎస్ఐ షేక్ మహబూబ్

మద్దూరు(హుస్నాబాద్): మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ షేక్ మహబూబ్ సూచించారు. మండల పరిధిలోని మర్మాముల గ్రామంలో ఆదివారం కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరన్నా మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. మూఢనమ్మకాల పేరుతో దాడులు చేసు కోవడం సరికాదని, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–03లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ స్నేహితులు 22 యేళ్ల తర్వాత కలుసుకుని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. అనంతరం గురువులను సన్మానించారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర


హతీరాంనాయక్‌తండాలో శోభాయాత్ర

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్, అంబన్‌నాయక్, శ్రీరాంతండా గ్రామాల్లో ఆదివారం హనుమాన్ మాలధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కీర్తలు ఆలపిస్తూ ఆంజనేయుని విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు కొలుగూరి మధకర్‌రెడ్డి, సాగర్, భానోతు లింగమూర్తి, గుగులోతు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్దిపేట నుంచి కొండగట్టుకు..

సిద్దిపేటజోన్: హనుమాన్ దీక్ష చేపట్టిన వంద మంది స్వాములు ఆదివారం సాయంత్రం సిద్దిపేట నుంచి కొండగట్టుకు పాదయాత్ర ప్రారంభించారు. గురుస్వామిగూడెం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాముల కోటిలింగేశ్వర ఆలయం నుంచి బయలుదేరారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బుధవారం కొండగట్టుకు చేరుకోనున్న స్వాములు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేయనున్నారు.

హనుమాన్ నామస్మరణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట నుంచి సుమారు 100 మంది హనుమాన్ మాలధారణ స్వాములు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఉమాపార్థివ కోటిలింగాల ఆలయం నుంచి యాత్ర ప్రారంభించారు. మహిళలు వారికి మంగళహారతులతో స్వాగతం పలికారు.

అలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యువతి వివాహం


నూతన వధూవరులతో అలయన్స్ క్లబ్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నిరుపేద యువతి వివాహం జరిపించారు. ఉమాపార్థీవకోటిలింగాల ఆలయంలో ఆ క్లబ్ సభ్యులు వర్ష(సంధ్య), వినయ్‌కుమార్ వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాములు, అంజయ్య, బాలచంద్రం, వైకుంఠం, అంతయ్య పాల్గొన్నారు.

హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ


ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్‌రెడ్డి తదితరులు


మాట్లాడుతున్న శ్రీనివాస్

హుస్నాబాద్: హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో ఆదివారం ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుమల, శ్రీనివాస్, అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, స్వరూప, సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

కోహెడ(హుస్నాబాద్): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 22న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో జరుగనున్న హిందు ఏక్తా యాత్రకు తరలిరావాలి మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, వెంకటేశం, నర్సయ్య, బాపురెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీశ్, రాజనీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 'సంస్కార భారతి' నూతన కార్యవర్గం



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సంస్కార భారతి సిద్దిపేట జిల్లా సమితి పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా లక్కిరెడ్డి విజయ, ప్రధాన కార్యదర్శిగా మద్దుల నవీన్, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మాతృశక్తి జిల్లా కమిటీ, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

◆ పంచముఖ హనుమాన్‌కు హోమం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిల్లాపూర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్షదారులు ఆదివారం హోమం నిర్వహించారు. చందన, పంచామృతాభిషేకాలు చేశారు. నవగ్రహ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

◆ నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

మద్దూరు(హుస్నాబాద్): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకరాయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మర్కూక్(గజ్వేల్): నిరుపేదల జీవితాల్లో సీఎం సహాయనిధి వెలుగులు నింపుతుందని మాజీ ఎంపీపీ పాండుగౌడ్ తెలిపారు. మండలంలోని పాములపర్తికి చెందిన బైండ్ల మహేశ్‌కు మంజూరైన రూ.32,500 చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ రూప్లా తండాలో జ్వరాలపై అప్రమత్తం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): జ్వరం, చికున్‌గున్యా లక్షణాలు ఉంటే అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశించారు. ఆదివారం సిర్గాపూర్ మండలం వంగ్దల్ రూప్లా తండాను ఆయన సందర్శించారు. తండాలో వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. శిబిరంలో చికిత్స పొందుతున్న బాధితుల వివరాలు, మందులను పరిశీలించారు. చికున్‌గున్యా లక్షణాలతో బాధపడుతున్నారని తెలిసిన వెంటనే డీఎంహెచ్‌ఓ గాయత్రీదేవితో మాట్లాడి తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు శిబిరం కొనసాగిస్తామన్నారు. తండాలో ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు.